


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 24 ఆగష్టు 2025

# వలస నేతలకే అధిక ప్రాధాన్యం

- నిజాయితీగా కష్టపడి పని చేసిన వారికి నిరాశ”
- ఎన్నికల సీజన్‌కే గుర్తొచ్చే వలస నేతలు
- పార్టీ జెండా మోసిన సీనియర్ కార్యకర్తలకు విలువ లేదనే బాధ
- ఆర్థిక బలం  అంగబలం ఉన్నవారికే టికెట్లు
- గెలిస్తే పార్టీ లో, ఓడితే మరో పార్టీలో
- స్థానిక సమస్యల కోసం పోరాడిన సీనియర్ నేతల అసంతృప్తి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

ఎన్నికల సమయంలో పార్టీల మార్పిడి నేతలకు  అధిక ప్రాధాన్యం లభిస్తోందని, చాలా ఏళ్లుగా పార్టీ కోసం నిజాయితీగా పనిచేస్తున్న స్థానిక నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే ఆర్థిక బలం, అంగబలం ఉన్న నేతలు ఇతర పార్టీల నుండి వచ్చి టిక్కెట్లు దక్కించుకోవడం, గెలిస్తే పార్టీలో ఉండడం, ఓడితే మళ్లీ పార్టీలు మార్చుకోవడం వంటి రాజకీయ క్రీడలు పునరావృత మవుతున్నాయని సీనియర్ నాయకులు ఆరోపిస్తున్నారు.“పొద్దుందాక కట్టెలు కొట్టినోడు పొయ్యిలకు కొట్టలేడు, అప్పుడే వచ్చినవాడు 60 ఎట్టాలు కొట్టాడని  అనే తెలంగాణ సామెతను గుర్తుచేస్తూ, ఎన్నికల సీజన్‌లో అకస్మాత్తుగా పార్టీలో చేరే వలస నేతలనే ప్రోత్సహించడం తప్పని, నిజాయితీగా పార్టీని బలపరిచిన సీనియర్ నాయకులకూ, కార్యకర్తలకూ విలువ ఇవ్వడంలేదని మండలంలోని వివిధ రాజకీయ పార్టీల సీనియర్ నేతలు తమ సన్నిహితుల



మిగతా 2 లో..


# దశదినకర్మ

తేది:- 24-08-2025 ఆదివారం రోజున



కీ॥శే॥ఆలేటి (సూర్ణ) భూధమ్మ గారు

మరణం: 16-08-2025 , 105 సం॥లు పూర్తి

సమాజంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించి.. మా అందరిని క్రమశిక్షణతో తీర్చిదిద్ది, ఆదర్శాల బాటలో నడిపించి..మీ ధైర్యం, తెగువ, సాహసం ప్రతి ఒక్కరికి ఆదర్శం.. తరాలు మారినా యుగాలు మారినా నిత్యం మా గుండెల్లో మీరు పూజింపబడుతూనే ఉంటారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన బేగరి భూమయ్య ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 30,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు శనివారం అందజేసిన నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ పరమేష్, టిఆర్ఎస్వి నాయకులు అశోక్ రెడ్డి, చింటూ నరేష్, ఎన్నారై రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## పాదయాత్ర లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



కామారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రం నుండి మెదక్ జిల్లా కొప్పుల్ సంగమేశ్వర ఆలయం వరకు శ్రావణ మాస ముగింపు సందర్భంగా కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్ర కార్యక్రమంలో శనివారం పాల్గొని భక్తులతో పాటు కొద్దిసేపు పాదయాత్ర చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ రమేష్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, యాకూబ్ ఆనంద్ పటేల్, రామకృష్ణ, మాణిక్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ఎండు గంజాయి పట్టివేత

**మునిపల్లి మేజర్ న్యూస్:**

కర్ణాటక రాష్ట్రం బీదర్ లో తక్కువ ధరకు ఎండు గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్ కు సరఫరా చేస్తున్న 500 గ్రాముల ఎండు గంజాయిని కంకోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీదర్ లోని ఇరానీ గల్లీలో ఎండు గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్ వైపు తరలిస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు శనివారం నాడు మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఓ స్కూటీపై అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా అందులో 500 గ్రాముల ఎండు గంజాయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. దీంతో ఎండు గంజాయిని సరఫరా చేస్తున్న మందుగుల మారుతి, మందుగుల అఖిల్ తేజ లను అరెస్ట్ చేసి, పట్టిబడిన ఎండు గంజాయి, ఒక స్కూటీ, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎండు గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకోవడం పట్ల కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ మునిపల్లి పోలీసులను అభినందించారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ మరియు వాండరర్స్ బుల్లెట్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నా,ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి రంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి నారాయణఖేడ్ మేజర్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ మరియు వాండరర్స్ బుల్లెట్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు మరియు ఇతర వస్తువులను డొనేట్ చేసిన సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని మా నారాయణఖేడ్ నియోజకవర్గ పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఇట్టి కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినందుకు డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ మరియు వాండరర్స్ బుల్లెట్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ యాజమాన్యానికి నియోజకవర్గ ప్రజల తరపున మరియు విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా నాటి నుండి నేటి వరకు విద్య పట్ల ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పాఠశాల ప్రారంభమైన మొదటి రోజు పుస్తకాలను విద్యార్థులకు అందజేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ మరియు ఇలాంటి సంస్థలు విద్యార్థుల యొక్క మెరుగు భవిష్యత్తు కొరకు ఇలాంటి కార్యక్రమాలను అందిస్తున్నందుకు విద్యార్థులు కూడా వాటిని సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి పట్లోళ్ల అనుపమ ఖేడ్ డిఎస్పి, డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ మరియు వాండరర్స్ బుల్లెట్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ యాజమాన్యా బృందం, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్, తాహిర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర పట్టణ ముక్తి నాయకులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# బాటిళ్లలో పెట్రోల్ విక్రయం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటలోని ఒక పెట్రోల్ బంక్ లో బాటిళ్లలో పెట్రోల్ విక్రయిస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. పెట్రోలు బాటిల్లో పొయ్యొద్దని నియమ నిబంధనలు ఉన్నా దాన్ని బేఖాతరు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ఈ పెట్రోల్ బంక్ లో విచ్చలవిడిగా పెట్రోల్ బాటిల్లలో విక్రయిస్తున్నారు. నిపుణుల సూచనల మేరకు ప్రభుత్వం విధించిన నిబంధనలను కూడా తుంగలో తొక్కుతున్నారు. బంకు యజమానుల నిర్లక్ష్య వైఖరి కూడా నేరగాళ్లకు ఉపయోగ పడుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దానిని వాడుకుంటున్నట్టు పలు ఘటనల్లో స్పష్టమైంది. దాంతో బాటిల్లతో డబ్బాలతో వచ్చే వారికి పెట్రోల్ అమ్మడం పై ప్రభుత్వం నిషేధం విధించింది ఇది తెలిసినా బంకు యజమానులు మాత్రం డబ్బులు దండుకోవడమే ధ్యేయంగా నిబంధనలకు నీళ్లు వదులుతున్నారు. నిబంధనలు పాటించకపోతే నేరగాళ్లు తాము కొనుగోలు చేసిన పెట్రోల్ ను తాము చేసిన ఘోరాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఎలా ఉపయోగిస్తారో పలు సంఘటనల్లో రుజువైంది అందుకు ఉదాహరణ దిశపై జరిగిన సామూహిక అత్యాచారం కేసు అత్యాచారం అనంతరం దిశను హత్య గావించిన నేరగాళ్లు ఆనవాళ్లు దొరక్కుండా పెట్రోల్ పోసి తగలబెట్టారు ఇందుకు మరో ఉదాహరణ అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ హత్య కావున పై విషయాలను పరిగణలోకి తీసుకొని జిల్లా సివిల్ సప్లై అధికారులు వెంటనే బాటిళ్లలో పెట్రోల్ అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుటున్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి

**మెదక్ మేజర్ న్యూస్**

వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరనీ స్థానిక ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎస్ఐ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల యూత్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మండపాలను ఏర్పాటు చేసే ముందు తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలను వివరించారు. గ్రామాలలో ఒక యూత్తో మరొక యూత్ పోటీపడి అతి పెద్ద వినాయకులను పెట్టి మీరు ఇబ్బంది పడకండి ఇతరులను ఇబ్బంది పెట్టకండి. వినాయక మండపాల ఏర్పాట్ల కోసం అధిక డబ్బులు ఖర్చు చేయదని అన్నారు. వినాయకుడి ఏర్పాట్లు చేసే ముందు ఆన్లైన్ అప్లై కంపల్సరీ చేసుకోవాలన్నారు. అలాగే విద్యుత్ చలాన్ కట్టుకొని విద్యుత్ ఉపయోగించుకోవాలన్నారు. చందా డబ్బులు వృధా చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం ఉపయోగించండి గ్రామాలలో సిసి కెమెరాలు పెట్టించుకోవడం ద్వారా గ్రామాలలో యువతకు మంచి పేరు ప్రతిష్టలు రావడమే కాకుండా గ్రామాలలో జరిగే దొంగతనాలను కూడా అరికట్టవచ్చు అన్నారు. ఈ మధ్యకాలంలో దొంగలు గ్రామాలలో బీభత్సం సృష్టిస్తున్నారు తాళం వేసి ఉంటే చాలు అది ఇల్లయినా షాప్ అయినా సరే తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వలస నేతలకే అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి..)

వద్ద అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారుత్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇలాంటి వలస నేతలకు టికెట్లు ఇస్తే, తమలాంటి పార్టీకి అండగా నిలిచిన నిజాయితీ నాయకులు పని చేయరని, ఈ సారి తమ కష్టానికి గౌరవం లేకపోతే ఆందోళన తప్పదని హెచ్చరిస్తున్నారు.



## తపస్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ తహసిల్దార్ కి వినతి పత్రం.




**చేగుంట. మేజర్ న్యూస్**

తపస్ మండల శాఖ అధ్యక్షుడు రావుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు మధునాల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో, సిపిఎస్ రద్దు కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తపస్ సంఘము ఆధ్వర్యంలో కొనసాగించడం జరిగిందని , నేటి ప్రభుత్వంమేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని. సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయు లు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నారని,నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాతపెన్షన్ అమలు చేస్తారా? లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగు తారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసింది. కానీ, అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతామంటూ పిఎస్ఆర్డీఎతో ఒప్పందం చేసుకుందని, తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్ర దించకుండానే తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 న జీవో ఎం.ఎస్ నెం. 28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది అని,తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపం గా మారిన జీవో నెం.28 రద్దుచేసి నేటి ప్రభుత్వం %శీజూం% ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, జిల్లా బాధ్యులు పట్లూరి యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షురాలు అమరేశ్వరి, మండల బాధ్యులు రాధా, సంధ్యారాణి, మేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, రఘుపతి, పీసీ బక్కప్ప, రాజేశ్వర్, ధనుంజయ, షి రిగే శ్రీనివాస్, జగదీశ్వర్, భవాని, శారద, శ్రీవాణి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట మండలం పరదిలోని కోనాపూర్ గ్రామంలో సీఎం సహాయ నిధి ద్వారా పాపయ్య గారి సంజీవరెడ్డి కి 28 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దిరాములు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గడ్డం సురేష్ పి ఎస్ ఎస్ డైరెక్టర్ నందు మైపాల్ రెడ్డి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి సతీష్ పాల్గొన్నారు

## ఆలయంలో డ్రైడే కార్యక్రమం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో నీటి తొట్టిలను శు భ్రం చేసి ఆలయంలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామంలో ఆలయాన్ని ప్రతివారం శుద్ధి చేసుకున్నట్లయితే భక్తితోపాటు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులువెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, నాయిని లక్ష్మణ్, పంపరి శివకుమార్, చంద్రకాంత్ గౌడ్,కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నాకే నోటీసులు జారీ చేస్తారా?!

నా వెనకాల ఎవరున్నారో మీకు తెలుసా?

వారం రోజుల్లో నిన్ను ట్రాన్స్ఫర్ చేయిస్తా?

బిల్డర్ల అరాచకాలకు... జంకుతున్న అధికారులు..

అక్రమ కట్టడాలతో వాక్బోర్డ్ భూముల దోపిడి....

వాక్బోర్డ్ ఆస్తుల రక్షణలో అధికారులు విఫలం..

సర్వేనెంబర్ 228 , 229 ఆస్తులపై మాఫియా కన్ను..

ఎట్టకేలకు నిర్మాణాలకు....నోటీసులు జారీ చేసిన మున్సిపల్ అధికారులు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని, పటేల్ గూడా గ్రామ పరిధిలో అక్రమ వెంచర్లతో అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నారు.

అక్రమాలను అడ్డుకోవాల్సిన, ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారు.పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో, అనేక అక్రమాలు జరుగుతున్న గాని, అధికారులకు, గ్రామస్తులు ఎన్నిసార్లు, ఫిర్యాదులు, చేసిన పట్టి, పట్టనట్టు వ్యవరిస్తున్న దృశ్యం,ఫోర్జరీ సంతకాలతో బిల్డర్లు వక్ బోర్డ్ భూములపై కన్నేసి, కాలం చెల్లిన అనుమతులతో ఇండిపెండెంట్ గృహాలను ,నిర్మించి విక్రయించడం చేస్తున్నారు.అడ్డదారులు తొక్కుతున్న, బిల్డర్లకు స్థానిక నేతలే అండదం డలుగా , నిలిచి సూత్రధారులు,పాత్రధారులుగా, మారి అక్రమ దందకు దగ్గరుండి, ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం, అక్రమ దందా కారణంగా పటేల్ కూడా పరిధిలోని నిర్మాణాలు చేపట్టి, మున్సిపల్ కు వచ్చే ఆదాయాన్ని భారీగా గండి పడుతుండగా, బిల్డర్లు నేతలు, కోట్లకు పడగలెత్తుతున్నారు.పటేల్ గూడ లో వేలుస్తున్న అక్రమ వెంచర్ల పై ,కాలం చెల్లిన పరిమిషన్లతో, ఇండిపెండెంట్ హౌస్ ,నిర్మాణాలు జోరుగా చేపట్టడం జరుగుతుంది. అక్రమ వెంచర్లపై, అక్రమ నిర్మాణాలపై , జిల్లా కలెక్టర్ దృష్టి సారించి, అక్రమ నిర్మాణాలపై ,ఉక్కుపాదం మోపడంతో ,పాటు సూత్రధారులు ,పాత్రధారులు,అధికారులపై వేటు వేయాల్సిందిగా, సర్వత్ర డిమాండ్ వినిపిస్తుంది.హెచ్ఎండిఏ అనుమతి ఉంటేనే.... గ్రామ పరిధిలో ఎలాంటి వెంచర్లు నిర్మించాలన్న, హెచ్ఎండిఏ అనుమతి తప్పనిసరి చేస్తూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో నిర్ణయం తీసుకున్నారు. అప్పటినుండి గ్రామపంచాయతీ నుండి వెంచర్లకు ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదు, ఇక హెచ్ఎండి అనుమతి పొందిన లేఔట్లలో నిబంధనల ప్రకారం, రోడ్లు, డ్రైనేజ్ ,వీధి దీపాలు, పార్కులు, ఏమ్యూనిటీస్, ఇలా దాదాపు 40 శాతం లేఅవుట్లోని, స్థలాన్ని వదిలేయాల్సి ఉంటుంది.ఎల్పీ నెంబర్ తీసుకుని వెంచర్ను, పూర్తిగా డెవలప్ చేశాక కొనుగోలుదారులకు, సదరు డెవలపర్ ప్లాట్లను విక్రయించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం డెవలపర్

# గుంతపల్లి శివారులో మైనింగ్ వ్యాపారం

## రోడ్లు ధ్వంసం రైతు మృతి ప్రజల్లో ఆగ్రహం

## అధికారుల నిర్లక్ష్యంపై రెండు గ్రామాల వాసుల ఆవేదన

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని గుంతపల్లి గ్రామ శివారులో గత మూడు సంవత్సరాలుగా అసైన్మెంట్ భూముల్లో ప్రభుత్వ అనుమతులతో మైనింగ్ వ్యాపారం కొనసాగుతోంది. అయితే, మైనింగ్ కారణంగా గుంతపల్లి గ్రామం గుండా రోజంతా లారీలు అధిక లోడుతో తిరుగుతుండటంతో రహదారులు పూర్తిగా పాడైపోయాయి. వాహనదారులు, రైతులు, గ్రామంలోని ఇళ్లవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**లారీ ఢీకొని రైతు మృతి**

శనివారం ఉదయం పొలానికి బైక్ పై వెళ్తున్న రైతును వేగంగా వచ్చిన మట్టి లారీ ఢీకొట్టింది. డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో స్థానికుల ఆగ్రహం మరింత పెరిగింది. రహదారుల దుస్థితి గుంతపల్లిసంగారెడ్డి .గుంతపల్లి శంకర్పల్లి రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. రాత్రింబవళ్లు తేడా లేకుండా లారీలు తిరుగుతుండటంతో ప్రజల రాకపోకలు అసాధ్యమవుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఇండ్లవారికి రోజూ మట్టి దూళి, శబ్ద కాలుష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల ఆవేదన ప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మైనింగ్ అనుమతులు ఎప్పటివరకు ఇచ్చారు? ఎంత మట్టి తీయాలి, లారీలు ఎంత లోడుతో వెళ్లాలి? గ్రామస్తుల సమస్యలను పరిగణనలోకి తీసుకుంటున్నారా లేదా? ఈ అంశాలపై ఎవరూ పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా మైనింగ్ వ్యాపారం ప్రజల ఆరోగ్యం, రోడ్ల పరిస్థితి, రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా మైనింగ్ వ్యాపారులు తమ ఇష్టానుసారంగా లారీలు నడిపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా మట్టి



తరలింపులు సాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్థులు గాజులగూడెం, గుంతపల్లి గ్రామాల ప్రజలు ఇప్పటికైనా ఉన్నతాధికారులు మైనింగ్ అనుమతుల పరిస్థితిని పరిశీలించి, రోడ్ల దుస్థితిని సరిచేసి, నిబంధనల ప్రకారం మైనింగ్ కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అంజనాద్రి మహా పాదయాత్రకు పేటలో ఘన స్వాగతం..

**పేట రామాలయంలో భజనలు ప్రత్యేక పూజలు..**
**కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయానికి చేరుకున్న పాదయాత్ర..**



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

మాసాన్ పల్లి అంజనాద్రి క్షేత్ర నుండి శనివారం కిషోర్ పంతులు ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు పెద్ద శంకరంపేటలో రామాలయం వద్ద ఘన స్వాగతం పలికారు.. మాసాన్ పల్లి అంజనాద్రి క్షేత్రం నుండి ప్రారంభమైన మహా పాదయాత్ర లో శ్రీరాముడు. హనుమాన్ విగ్రహాలతో పెద్ద శంకరంపేట పట్టణపుర వీధుల గుండా ఊరేగింపుగా రామాలయానికి చేరుకున్నారు. పేట రామాలయంలో భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక భజనలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద శంకరంపేట నుండి సైతం గ్రామ పెద్దలు యువకులు హిందూ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.. ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయం వద్ద భక్తులందరికీ రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యల్పహారం తేనీటి విందు భక్తులందరికీ అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి.. మోచి గంగారం.. రామలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరీ కనకరాజు.. గ్రామ పెద్దలు హిందూ సంఘాల బాధ్యులు జంగం శ్రీనివాస్ మురళి పంతులు.. సుభాష్ గౌడ్ కందుకూరి రవీందర్.. శ్రావణ్ కుమార్.. సంతోష్ కుమార్ సతీష్ గౌడ్ రవి వర్మ సురేష్ అధిక సంఖ్యలో యువకులు అధిక సంఖ్యల హిందూ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు

## పేటలో యూరియా కోసం రైతుల బారులు



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

. పెద్ద శంకరంపేటలోని ఫర్టిలైజర్ దుకాణం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. శనివారం ఒక్కసారిగా రైతులందరూ ఎరువుల కోసం రావడంతో పేట పోలీసులు అక్కడికి చేరుకొని రైతులందరినీ వరుస సంఖ్యలో నిలబెట్టి అందరికీ ఎరువులు అందేలా చూశారు.. మరికొంత ఎరువులు యూరియా నేడు రానున్నట్లు దుకాణ యజమానులు తెలిపారు..

# విద్యుత్తు సరఫరాకు అంతరాయం.

## ఏడిఈ ఆదయ్య

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, ట్రీ కటింగ్, కరెంట్‌తీగల మార్పులు, డీటీఆర్ మైంటెనెన్సు కొరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందించేందుకు సబ్?స్టేషన్లలో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్?తో పాటు అవసరమైన చోట కరెంట్? తీగలను మార్పులు డీటీఆర్ మైంటెనెన్సు తదితర పనులు చేయనున్న దృష్ట్యా రామాయంపేట మండల కేంద్రం, మండల పరిధిలోని 33/11KV రామాయంపేట సబ్?స్టేషన్లలో పరిధిలోని దామారచెరువు,వెంకటాపూర్,రామాయంపేట AGL,రామాయంపేట town -2,రామాయంపేట టౌన్-1,టౌన్ మొత్తం, ఆదివారం (ఈనెల 24న) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయంలో ఆయా గ్రామాలు, పట్టణ ప్రజల నూ కోరారు

## వివేకానంద విద్యాలయంలో

# అంతరిక్ష దినోత్సవ వేడుకలు




**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణం లోని వివేకానంద విద్యాలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారుచేసిన స్పేస్ సంబంధిత ప్రాజెక్టులు ప్రదర్శనలో భాగంగా . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి ఏ.శ్రీనివాస్ ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన మినీ ప్లాంటోరియంను వీక్షించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ప్రాజెక్టులు తయారుచేసి విజయాలను సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి యేడు అంతరిక్ష దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనలకు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, రవికాంత్, జ్యోతిక, నీరజ, నిమిష తదితరులు పాల్గొన్నారు.





## వరి పిలుకలకు సివిఆర్ పద్ధతి ఎంతో మేలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



వరికి సివిఆర్ పద్ధతిలో స్ప్రే చేసినట్లయితే అధిక పిలకలు వస్తాయని తెగులను నివారించుకోవచ్చు అని నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రైతు రత్న గారి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సివిఆర్ పద్ధతిలో 25 కిలోల లోపల మట్టి 25 కిలోల బయట మట్టి పావు కేజీ ఆముదం నూనె మట్టికి బాగా పట్టించాలి 2 కేజీల మొలకలు అలాగే 2 కేజీల మొలకలు వచ్చిన వడ్లను ఆఫ్ కేజీ కుక్కుడు కాయలను నానబెట్టి వీటన్నిటిని 200 లీటర్ల డ్రమ్ములో పోసి కర్ర సాయంతో కలుపుకొని వరి పంటకు స్ప్రే చేసినట్లయితే పిలకలు అధిక స్థాయిలో వస్తాయని తెగుళ్ళ నివారణ కూడా నివారించవచ్చున్నారు.మొదటి దఫాలలో జీవామృతం, రెండోసారి వేస్ట్ కంపోజ్, మూడోసారి సివిఆర్ పద్ధతిలో వరి పంటకు మట్టి ద్రవం స్ప్రే చేస్తున్నామని తెలిపారు.

## బాంబ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో తనిఖీలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో శనివారం పలు దుకాణాలలో డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్ విత్ డాగ్ తో సహా తనిఖీలు చేపట్టామన్నారు. గ్రామాలలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల రవాణా ను అరికట్టేందుకు తనిఖీలు నిర్వహించామన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లయితే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, కానిస్టేబుల్ అశోక్, రమేష్, బాంబు స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు సన్మానం

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శిరీష మరియు మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ గారిని %TPUS ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తపస్ అధ్యక్షులు గుజ్జరి రవి, ప్రధాన కార్యదర్శి కాన్సిరాం జాదవ్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు సత్య కుమార్, ప్రవీణ్, బేతయ్య, ఉదయ్ కుమార్, దీపిక, నవ కాంత్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏఈ.

చేర్యాల మేజర్ న్యూస్



చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏఈ కడవేరుగు పంచాయతీ సెక్రటరీ, ఇందిరమ్మ కమిటి మరియు కాంగ్రెస్ మండల నాయకులు తాళ్లపల్లి రమేష్ పరిశీలించారు, లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్లను ఏ స్థాయిలో ఉన్నాయని పరిశీలించారు అలాగే మండల నాయకులు రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతున్నాయని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆరుట్ల వినీత్ దొంగల లింగారెడ్డి కొమ్మినేని నరేందర్ కడవేరుగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతువేదికలో నానో యూరియా పై అవగాహనా కార్యక్రమం.



చేర్యాల మేజర్ న్యూస్

చేర్యాల మండల కేంద్రంలో రైతులు నానో ఎరువులు వాడ టం వలన అధిక లాభాలు ఉన్నాయని చేర్యాల ఏడీఏ రాధిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐ ఎఫ్ఎఫ్సిఓ సంస్థ ప్రతినిధులు మరియు వ్యవసాయ అధికారి బోగేశ్వర్ లు నానో యూరియా మరి యు నానో డిఎపి పంటలపై పిచికారి చేయడం వలన కలిగే ప్ర యోజనాల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రాధిక మాట్లాడుతూ నానో యూరి యా నానో డిఎపి పంటలకు వాడుకోవడం వలన రైతులకు ఖర్చు తగ్గడమే కాకుండా దిగుబ డి కూడా పెరుగుతుందని సూచించారు. అనంతరం ఇఫ్కోమేనేజర్ మాట్లాడుతూ ఒక బస్తా యూరియా 45 కేజీ, ఒక నానో యూరియా 500 ఎంఎల్ తో సమా నమని కావున యూరి యా బస్తా కోసం బారులు తీరి సమయం వృథా చేసుకోవడం కంటే ఒక్క 500 ఎమ్మెల్ నానో యూరియా వాడాలని దీనిలో నైట్రోజన్ వృథా కాదని లాభాల విష యంలో చూస్తే బస్తా కంటే బాటిల్ వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ అని అన్నారు. ఈకార్య క్రమంలో ఇఫ్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఏవో భోగేశ్వర్, ఎఇఓలు ప్రవీణ్ కుమార్ రవళి అఖిల పూజ శ్రావ్య రజిత మౌనిక, చేర్యాల మండల రైతులు పాల్గొనడం జరిగింది.

# శ్రీవిద్య పాఠశాల బెస్ట్ ప్రిన్సిపాల్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు

పాపన్నపేట. మేజర్ న్యూస్:




శ్రీవిద్య పాఠశాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు దక్కింది.. శనివారం నాడు హైదరాబాద్ లోనీ నియో కన్వెన్షన్ లో ఏడోటెక్ ఎక్స్పో ఆధ్వర్యంలో బెస్ట్ ప్రిన్సిపల్స్ అవార్డులు అందజేశారు.. మెదక్ జిల్లాలో 8 పాఠశాలలు ఎన్నికయ్యాయి. అందులో మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. కరెస్పాండెంట్ నిట్టలాక్షప్ప .సుమన్.లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు దక్కింది.. గ్రామీణ ప్రాంతంలో అత్యుత్తమైన విద్యతోపాటు, వ్యక్తిత్వ వికాసం. సాంస్కృతిక. క్రీడా రంగంలో రాణిస్తున్నందుకు అవార్డుకు ఎన్నికయింది.. పాఠశాలకు జాతీయ అవార్డు రావడంతో శ్రీవిద్య పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు...

# చదవాలంటే మూడు కిలోమీటర్లు నడవాల్సిందే

**విద్యార్థుల కాలినడక కష్టాలు తీరేనా**

**పలుమార్లు ఉపాధ్యాయులు తెలియజేసిన కళింగ కోళ్ల ఫారం యజమాని నిర్లక్ష్యంగా సమాధానం**



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్........

విద్యార్థులు చదువుకోవాలంటే కాలినడకన వెళ్లాల్సిందే. కుకునూరుపల్లి మండల పరిధిలోని బొప్పాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఒరిస్సా రాష్ట్రం బరంపూర్ జిల్లావాసులు మరియు మంచిర్యాల జిల్లాకు చెందిన పలు కుటుంబాలు బతుకుదెరువు కోసం కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామ శివారులో ఉన్న కలింగ కోళ్ల ఫారంలో పని చేసుకుంటూ జీవనన్ని గడుపుతున్నారు. ఆకుటుంబాల చెందిన పిల్లలను బొప్పాయిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పదిమంది విద్యార్థులు చదువుకుం టున్నారు. ఉదయం 3 కిలోమీటర్లు సాయంత్రం 3 కిలోమీటర్లు నడవాల్సిందే ఈ పరిస్థితి దాపరిం చింది. విద్యార్థులు ప్రతిరోజు ఆరు 6 కిలోమీటర్లు, బ్యాగులతో నడుచుకుంటూ వెళ్లాలంటే ఇబ్బం దులకు గురవుతున్నారు. కళింగ కోళ్ల ఫారం యజమాన్యం బతుకు తెరువు వచ్చిన ఆకుటుం బాలకు మౌలిక వసతులు కల్పించాలి. వారిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జూన్ నెల బడి బాట కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ బచ్చలి సత్తయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కళింగ కోళ్ల ఫారం యజమానితో విద్యార్థులు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నారని తెలియజేశారు. విద్యా ర్థులకు ఆటో సౌకర్యం కల్పించాలని యజమానిని కోరారు. ఆయన ఆటో సౌకర్యం కల్పించలేము మీకు ఇష్టముంటే ఇక్కడే వచ్చి చదువు చెప్పాలని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వసంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని బొబ్బాయిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**-జిల్లా కలెక్టర్ హైమావతి**

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:

డాక్టర్లు పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. శనివారం మండల పరిధిలోని చింతమడక గ్రామంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, చెక్ చేశారు. స్టాఫ్ నర్సు నసీబ్ సుల్తానా ఫార్మసిస్ట్ మాత్రమే ఉన్నారని మెడికల్ ఆఫీసర్ జి. భాస్కర్ 13 వ తేదీ నుండి విధులకు రావట్లేదని అడగ్గా వర్గల్ మండలం లో డిప్యూటేషన్ ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. వెంటనే డిఎంఅండ్ఎచ్ఓ తో ఫోన్ మాట్లాడి రోజు 70నుండి 80 మంది ఓపి ఉండే ఆసుపత్రికి డాక్టర్ నీ డిప్యూటిషన్ ఇవ్వకూడదని తప్పనిసరిగా రెగ్యులర్ డాక్టర్ నీ ఆసుపత్రిలో ఉంచాలని అన్ని డిప్యూటిషన్ రద్దు చెయ్యాలని ఆదేశించారు. లింగయ్య సిఎచ్ఓ లీవ్ లెటర్ పెట్టీ శాంక్షన్ కాకుండా సెలవు తీసుకున్నారని రిజిస్టర్ లో కంప్లైంట్ రాసారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు వస్తారా అని ఆరా తియ్యగా డాక్టర్ అప్పుడప్పుడు వస్తాడని నర్సు లు బాగా చూస్తారని కలెక్టర్ కి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు.

# సెప్టెంబర్ 1న పిఆర్టియు మహాధర్నా

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్.......

ఉపాధ్యాయుల సమస్యలు తీర్చాలి, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కుకునూరుపల్లి మండలం పిఆర్టియు అధ్యక్షులు కూరెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన




విరమణ సమయంలో పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర శాఖ సెప్టెంబర్ 1న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్న పోస్టర్ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిరుమల వెంకటరమణ రాష్ట్ర అసోసియేంట్ అధ్యక్షులు విరుపాక అజయ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు విరుపాక సత్యనారాయణ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల సేఫ్టీ కిట్లు వాడకం పై ట్రైనింగ్



**చేర్యాల మేజర్ న్యూస్**

చేర్యాల పట్టణం లోని ఎల్లమ్మ గుడి ఆవరణలో చేర్యాల మండలం లో నీ వివిధ గ్రామల కల్లు గీత కార్మికులకు కటమయ్యా రక్షణ కవచం(కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు) వాడకం పై జనగామ జిల్లా కోఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లయ్య సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ బండకింది అరుణ్ ఎక్సైజ్ .ఎస్ ఐ.సురేష్ , ఎక్సైజ్ .ఎస్ ఐ సువర్ణ గార్ల ఆధ్వర్యంలో గీత కార్మికులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. చేర్యాల మండలం లో నీ ఆకునూరు, చేర్యాల, దొమ్మాట, చిట్యాల, గుర్జకుంట, చుంచనకోట, నాగపురి, కడవెర్గు, అర్జున్ పట్ల, వేచరేణి గ్రామాల నుండి వచ్చిన గీతా కార్మికులకు 80 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది, అనంతరం కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్లు గీత కార్మికులకు ఎలా ఉపయోగించాలో వారు వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టి పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షణ కవచం ను తీసుకున్న ప్రతి కల్లుగీత కార్మికుడు మోకులను విధిగా ఉపయోగించుకోవాలనీ వారి గీత కార్మికులను కోరారు,తాటి చెట్టు నుండి జారిన కింద పడకుండా గీత కార్మికులకు ప్రాణానికి హాని జరగకుండా ఈ సేఫ్టీ కిట్ కాపాడుతుందని అన్నారు, ఈ సేఫ్టీ కిట్ ట్రైనింగ్ కు ట్రైనర్స్ గా కుర్ర ఉప్పలయ్య, కంకటి రాజయ్య, బాల్నే కార్తీక్, వడ్లకొండ వెంకటేష్, బుషి గంపల సమ్మయ్య, బసవ గాని మహేందర్, మూల వైకుంఠం ,పోతుల అంజయ్య వ్యవహరించారు,ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో చేర్యాల పట్టణ సొసైటీ అధ్యక్షులు పచ్చి సిద్ధిరాములు గౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు అనగోని నరసింహులు, ఆకుల కనకయ్య, గుడాల గణేష్, చంద్రమౌళి,తిరుపతి, సత్యనారాయణ, నర్సయ్య మరియు ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రణీత్, నరసింహులు గ్రామాల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి

# సీపీఐకి తీరనిలోటు

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
### సీపీఐ ఆధ్వర్యంలో సురవరం చిత్రపటానికి నివాళులు



**చేర్యాల :**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అగ్ర నాయకులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి తెలంగాణ రాష్ట్రానికి, సిపిఐ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతిపట్ల పట్టణంలోని అంగడి బజారులో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ లో చేరి విద్యారంగా సమస్యలపై అలుపెరగని పోరాటం కొనసాగించిన సురవరం సుధాకర్ రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యా వైద్య ఉపాధి హక్కులకై ఉద్యమించి భారత విద్యార్థి యువతను ఏకం చేశాడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు రథసారథిగా సిపిఐ నిర్మాణాన్ని పటిష్ట పరుస్తూ పాలకుల విధానాలపై సమరశంఖం పూరించాడని అన్నారు. 1971లో సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా పనిచేశాడని 1985, 1989, 1994 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశాడని అన్నారు. రెండు పర్యాయాలు నల్లగొండ ఎంపీ గా ఎంపీగా గెలుపొందాడని అన్నారు. కార్మిక శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా పని చేయడంతో పాటు అనేక పార్లమెంటరీ కమిటీలకు చైర్మన్ గా పనిచేశారని తెలిపారు. సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ 2012 మార్చి 31న పాట్నాలో జరిగిన సిపిఐ పార్టీ మహాసభలలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై మూడు పర్యాయాలుగా 2019 వరకు విశేష సేవలు అందించారని అన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకుడిగా అనేక భూ పోరాటాలు నిర్వహించి పేదలకు ఇంటి స్థలాలు సాధించి పెట్టారని, విద్యార్థి, యువత కార్మిక కర్షక అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి భారతదేశ ప్రజానీకానికి ఎన్నో సేవలు అందించారని, సురవరం సుధాకర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని చేర్యాల ప్రాంతంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నరసింహా చారి, పొన్నబోయిన మమత, గుడెపు సుదర్శన్, నిమ్మల పర్శరాములు, నర్సిరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ఒక వరం

**పాపన్నపేట, మేజర్ న్యూస్**

చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఎంతో మేలు చేస్తుందని పాపన్నపేట మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు ఆయన పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం మహేశ్వర్, ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ రియాజ్ తో కలిసి ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు రెగ్యులర్ స్కూల్ సర్టిఫికెట్లతో సమానమని వెల్లడించారు. ఈనెల 31 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్ ఫీజు గడువు ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, విశ్వనాథం, సుభాష్ , మహమూద్ తదితరులున్నారు.

## నూతన ఎంపీడీఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**చేర్యాల మేజర్ న్యూస్**



చేర్యాల మండలం ఎంపీడీఓ గా నూతనంగా బదిలీ పై వచ్చిన మండల అభివృద్ధి అధికారి చిలుముల శ్రీనివాస్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెల్పి, శాలువా కప్పి సన్మానించిన బిజెపి చేర్యాల పట్టణ, మండలాధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్,కర్క తిరుపతి రెడ్డి, . ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, ఎస్సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుర్రారం బాలనర్సయ్య, సీనియర్ నాయకులు ముచ్చేంతుల సిద్ధారెడ్డి, వడ్లకొండ వెంకటేశం, నిమ్మ లక్ష్మారెడ్డి, బయ్యారపు యాదగిరి, మారబోయిన మహేష్, గుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు భూంపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఐదుగురి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు, ఇద్దరు పారిపోయినారు, అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 29,375/- రూపాయలు, 04మొబైల్ ఫోన్లు,04 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు.భూంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. వివరాలు ప్రకారం...1పాతూరి శ్రీనివాస్ నివాసం భూంపల్లి 2 పట్టి రాకేష్ నివాసం రుద్రారం 3 కుని ప్రభాకర్ నివాసం రుద్రారం 4 చిట్యాల రాజిరెడ్డి నివాసం రుద్రారం 5 టేకులపల్లి శ్రీనివాస్ నివాసం తాళ్లపల్లి పరారీలో ఉన్నవారు.6 గోపరి పెంటయ్య నివాసం వెంకటాపూర్ 7 గోపరి యాదగిరి నివాసం తాళ్లపల్లి ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో ఫామ్ హౌస్ లలో ఇళ్ళల్లో పేకాట బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి..

**పాపన్నపేట, మేజర్ న్యూస్**



సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాల్సిందిగా తపస్ ఆధ్వర్యంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్ కు శనివారం వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వినతి పత్రం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు, సిపిఎస్ విధానం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగ వర్గం ఎంతో నష్టపోతుందని ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ ప్రవేశ పెట్టాల్సిందిగా ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట తపస్ మండల ప్రధాన కార్యదర్శి పైతర దుర్గాప్రసాద్, జిల్లా బాధ్యులు టీ.నరసింహులు, ప్రసాద్ రెడ్డి, తులసిరామ్, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయులు యాదయ్య, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన



## నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శనివారం సంగారెడ్డిలోని తార డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ "యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ మిషన్ పరివర్తన' కార్యక్రమం జరుగుతోంది. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తుంటే లేదా విక్రయిస్తుంటే 14446 లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించవచ్చు అని తెలిపారు. అలాగే బేటీ బచావో బేటీ పడావో వంటి కార్యక్రమాలు, యువతకు కౌన్సిలింగ్ కూడా జరుగుతోందని వివరించారు. పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. మత్తు పదార్థాలు వినియోగించడం, విక్రయించడం చట్టపరమైన నేరం. కఠిన కారాగార శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. తదనంతరం అధికారులు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ బ్రాంచ్ అధికారి రమేష్, తార డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, జిల్లా ఆరోగ్య, విద్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అలీనగర్ అభివృద్ధికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారం



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అలీ నగర్ గ్రామాభివృద్ధికి సహకరించిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులను మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి అభినందించారు. శనివారం అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రతినిధులు మాజీ సర్పంచ్ ప్రకాశం చారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధిలో పరిశ్రమల పాత్రను ప్రశంసించారు. మౌలిక వసతుల కల్పనలో అన్ని విధాలా సహకరిస్తున్న పరిశ్రమ యాజమాన్యాన్ని కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అరబిందో ఫార్మా ప్లాంట్ హెడ్ శ్రీధర్ సూరత్, హెచ్ ఆర్ మేనేజర్ శంకర్ ప్రసాద్, మాజీ వార్డు సభ్యుడు వీరేశం గౌడ్, స్థానిక నాయకులు వేణుగోపాల్ కుమార్, బాలయ్య, స్థానికులు, ప్రదీప్ రాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ లో డాక్టరేట్ పట్టా ను పొందిన గిరిజన ముద్దు బిడ్డ రామావత్ ప్రకాష్

**పుల్కల్ మేజర్ న్యూస్..**



.లాల్ సింగ్ నాయక్ తండా గ్రామం లక్ష్మీసాగర్ మండల్ పుల్కల్ సంగారెడ్డి జిల్లా ప్రాంతానికి చెందిన రామావత్ హీర్య కుమారుడు రామావత్ ప్రకాష్ వ్యాయమ విద్య (స్పోర్ట్స్ )విభాగం లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నాడు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియం లో మంగళవారం19%ష్ట్ర% నాడు ఉదయం నిర్వహించిన 84 వ స్నాత్తకోస్తవం లో వర్సిటీ వాయిస్ ఛాన్సలర్ కుమార్, తెలంగాణా రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ, భరత్ దేశ ఇస్రో చేర్మెన్ నారాయణ్ సమక్షంలో డాక్టరెట్ పట్టా ను అదుకున్నారు పాలమూరు యూనివర్సిటీ మాజీ వీసీ ప్రస్తుత ఉస్మానియా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డిన్ సీనియర్ ప్రొపెసర్ ఎల్ బి లక్ష్మి కాంత్ రాథోడ్ పర్యవేక్షణ లో చేసిన పరిశోదనకు గాను ఈ డాక్టరట్ ని ప్రదానం చేశారు, ఈ సందర్బంగా కుటుంబ సభ్యులు స్నేహహితులు గ్రామస్థులు, డా,, రామావత్ ప్రకాష్ ను అభినందించారు,

## 29 మరియు 30 నుండి మండల స్థాయి ఎస్,జి,ఎఫ్ గేమ్స్

**పుల్కల్ మేజర్ న్యూస్**

మండలంలో డీఈవో సంగారెడ్డి ఆదేశాల మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి ఆటల పోటీలు ఆగస్ట్ 29 మరియు 30 తేదీల లో నిర్వహించ బడును. అండర్ 14 మరియు 17 విభాగాల లో కబడ్డీ, ఖో ఖో,వాలీ బాల్ గేమ్స్ ను బాల, బాలికలకు నిర్వహించ బడును. అండర్ 14 లో పాల్గొనే వారు 01.01.2012 నాడు లేదా ఆ తర్వాత పుట్టిన వారు, అండర్ 17 వారు 01.01 .2009 నాడు లేదా తర్వాత పుట్టిన వారు మాత్రమే అర్హులు.అందుకు తగిన ఆధారమైన బోనాఫైడ్ ను సమర్పించాలి. శనివారం నాడు వి శంకర్ ఎంఈఓ పుల్కల్ గారి అధ్యక్షతన సమావేశం ఎంఇఓ కార్యాయలం పుల్కల్ లో నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో పీడీ, పి ఈ టి, హెడ్మాస్టర్, టీచర్స్ , పాల్గొన్నారు.



## జిన్నారంలో కొనసాగుతున్న బోదకాలు నివారణ కార్యక్రమం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో ఎన్ డి ఏ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. శనివారం డాక్టర్ కోమలి ఆదేశాల మేరకు.. ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది జిన్నారంలోని ఇంటింటికి వెళ్లి బోదకాల నివారణకు సంబంధించిన ఆల్బెండజోల్ మాత్రలను చిన్నారులకు, గ్రామస్తులకు పంపిణీ చేశారు. సర్వేలో ఎత్తు కొలతల ప్రకారం మాత్రలు పంపిణీ చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగమణి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని రైతు మృతి కేసు నమోదు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని గుంతపల్లి గ్రామ శివారులో దుర్ఘటన జరిగింది. స్థానికంగా పొలం పనుల నిమిత్తం వచ్చిన రాములు (50) గాజులగూడెం గ్రామం, రంగారెడ్డి జిల్లా వాసి శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెళ్తుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు.డ్రైవర్ నిర్లక్ష కారణంగా అధిక వేగంగా లారీ నడపడం వల్లే మా నాన్న చనిపోయాడని కుమారుడు మహేందర్ తెలిపారు మృతుడి కుమారుడు మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్సై సోమేశ్వరీ తెలిపారు

## ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు

**జిన్నారం మేజర్ న్యూస్:**




కోట్లు విలువైన భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలను తీసుకుం టున్నట్లు తాసిల్దార్ దేవదాస్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆదేశాల మేరకు ఆర్ఐ జై ప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది బొల్లారం సర్వీస్ రోడ్డు సమీపంలో గల 243 సర్వే నెంబర్లో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలు ఉల్లం ఘించినచో శిక్షార్హులని పేర్కొన్నారు. ఇప్పటికే భూములను కబ్జా చేసిన వారిపై పోలీసు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీలో విలువైన ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుం టున్నట్లు పేర్కొన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లో శుక్రవారం నాడు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం వారు రాయికోడ్ మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది . ఈయొక్క తనిఖీలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సారిక మరియు రాయికోడ్ మండలం ఎస్సై చైతన్య కిరణ్ ఎరువుల దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు మరియు అదేవిధంగా లైసెన్సు లను క్షుణ్ణంగా పరిశీలించారు ప్రతి రైతుకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారుఅధిక ధరలకు కాకుండా సూచించిన ధరలకే విక్రయించాలని తెలిపారు.ఈయొక్క కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు పోలీసు శాఖ వారు పాల్గొన్నారు

## మాటూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల జాతర

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మాటూర్ గ్రామంలో ఇంకుడు గుంతలు తీయించడం జరిగింది ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకోవటం వల్ల భూగర్భ జలాలు అడగండి పోకుండా ఉంటాయని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియం చేసుకోవాలని ఏ పి ఓ రమేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి జావిద్ పాషా మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్ సీనియర్ మేటి బి తిప్పరాజు నాగయ్య శివకుమార్ కే నిర్మలమ్మ రోజమ్మ రత్నమ్మ లాజర్ లాలయ్య గౌతం కుమార్ వీరేందర్ ప్రశాంత్ రామప్ప గ్రామ సంఖ్య సభ్యులు గ్రామ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొని ప్రజలకు వివరించటం జరిగింది



# ఆంథోనీస్ లో ఫ్రెషర్స్ డే సందడి




**సంగారెడ్డి, ఆగస్టు 23:మేజర్ న్యూస్.**
సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో శనివారం నాడు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల పూర్వ విద్యార్థిని, టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 39వ ర్యాంకు సాధించిన మోక్షిత మరియు రెజోనెన్స్ విశ్వవిద్యాలయాల అకాడమిక్ డీన్ ఈ. విద్యాసాగర్ విచ్చేసి విద్యార్థినులకు ప్రేరణ నిచ్చారు. మోక్షిత మాట్లాడుతూ "జీవితంలో పెద్ద లక్ష్యాలను ఎంచుకుని చిన్న చిన్న ప్రలోభాలకు లోనుకాకుండా పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని అందుకోవచ్చు" అని సూచించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ "ఒకే లక్ష్యం కాకుండా వివిధ రంగాలలో అవకాశాలను ఉపయోగించుకోవాలి. మహిళా శక్తి అనేక రంగాలలో ప్రతిభను చాటుతోంది" అని వివరించారు. ఆంథోనీస్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఈ. సాలాన్ రెడ్డి "ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం" అన్నారు. కళాశాల డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ "విద్యతో పాటు విలువలు పెంపొందించుకోవాలి" అన్నారు. ప్రిన్సిపల్ ఈ. జ్యోతి రెడ్డి "మీ ఆరంభం అద్భుత విజయాలకు పునాది కావాలి" అని విద్యార్థినులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ ఈ. జైబాల రెడ్డి, మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ఈ. పాపులమ్మ, ఈ. అరుణారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జవహర్ సార్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేశారు.

## బోదకాల వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**భానూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి**



**పటాన్ చెరు మేజర్ న్యూస్**
బోదకాల వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని భానూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి అన్నారు. జాతీయ ఫైలేరియా నిర్మూలనలో భాగంగా శుక్రవారం పటాన్ చెరు మండలంలోని భానూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో మండల పరిధిలోని రుద్రారం గ్రామ సమీపంలోని తోషిబా పరిశ్రమలో 1813 మంది కార్మికులకు బోదకాల నిర్మూలన మాత్రలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ జాతీయ ఫైలేరియా నిర్మూలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. బోదకాల వ్యాధి నిర్మూలనకు డీఈసీ, ఆల్బెండజోల్, ఇన్విరిమేషన్ మాత్రలను కార్మికులకు వేయడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ మాత్రాలను మింగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ జిఎం %డ% హెచ్ఆర్ జి రామకృష్ణ, డాక్టర్లు స్వాతి సత్యనారాయణ, శ్రీవిద్య, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు ఎస్సై మధుసూదన్ రెడ్డి కీలక సూచనలు



**కల్హేర్ మేజర్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవాల నిర్వాహకులకు ఎస్సై మధుసూదన్ రెడ్డి శుక్రవారం కల్హేర్ పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు పలు సూచనలు చేశారు విద్యుత్ తీగలు అగ్ని ప్రమాదాలు రోడ్ల మూసివేత డీజేల వినియోగం వంటి అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచయ్య యువజన నాయకులు ప్రవీణ్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ జింకల వెంకటేశం పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు

## అవగాహన శిబిరం ఏర్పాటు.

**సూర్య మేజర్ న్యూస్ వట్టిపల్లి.**
వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో వట్పల్లి ఎస్సై ఆధ్వర్యంలో న్యాయ అవగాహన శిబిరం ఏర్పాటు చేసినారు. ఈ శిబిరం లో జోగిపేట జూనియర్ సివిల్ జడ్జ్ (శ్రీ మహమ్మద్ అసదుల్లా షరీఫ్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు చట్టపరమైన హక్కులు బాధ్యత గురించి వివరించినారు న్యాయవ్యవస్థ పనితీరు వివరించినారు. ఎలాంటి కష్టాలు ఎదురైనా ధైర్యంతో ఎదుర్కోవాలన్నారు .అత్యవసర పరిస్థితులు ఎదురైతే 1 0 0 కు కాల్ చేయాలి అన్నారు .ఆడపిల్లల కష్టాల గురించి రకరకాల చట్టాల గురించి తెలియజేసినారు. పేదల గురించి ప్రత్యేక కోర్టు వ్యవస్థ గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు అడ్వకేట్స్ నర్సింలు ,వెంకటేశం, వెంకటకృష్ణ ,శివప్రసాద్ ,ప్రిన్సిపాల్ మీనా దీన, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థిరాస్తి సంబంధిత గ్యాంగ్ నేరాలపై కఠిన చర్యలు

**10 ఏళ్ల రికార్డు ఆధారంగా కేసులు నమోదు చేయాలి: ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, ఆగస్టు 23 (మేజర్ న్యూస్):**



జిల్లాలో స్థిరాస్తి సంబంధిత నేరాలను అరికట్టే లక్ష్యంతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అధికారులు గ్యాంగ్ కేసుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గత 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు క్రిమినల్ కేసుల్లో కలసి పాలుపంచుకున్నట్లయితే, వారిపై గ్యాంగ్ క్రైమ్ నిబంధనల కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ చర్యల ద్వారా సమాజంలో నేరాలకు అలవాటు పడే వ్యక్తులను తొలగించడం, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడకుండా నిరోధించడం ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. కొత్త చట్టం ప్రకారం గ్యాంగ్ కేసులు బెయిల్ లేని నేరాలుగా పరిగణించబడతాయని, దోషిగా తేలితే ఏడేళ్ల వరకు కఠిన శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మానవ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏ. మల్లేశం

**అందోల్ మేజర్ న్యూస్:**
ఆల్ ఇండియా మానవ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆందోల్ మల్లేశం ను నియమించారు. శనివారం హైదరాబాదులోని ఉస్మానియా కళాశాలలో ఏర్పాటుచేసిన ఆల్ ఇండియా మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏ. మల్లేశంను నియమస్తూ రాష్ట్ర చైర్మన్ దయ సిద్దు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తన నియామకాన్ని సహకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులారా మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంటుంది.

**భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు**



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
శనివారం నాడు భవిత కళాశాల ఫ్రెషర్స్ పార్టీ సదాశివపేటలోని ఓ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఈ రెండు సంవత్సరాలు చాలా కీలకమని, విద్యార్థుల భవిష్యత్తులో మంచి మార్గం అయినా చెడు మార్గమైన ఈ రెండు సంవత్సరాలోనే వారి యొక్క భవిష్యత్తు తెలిపోతుందన్నారు. కాబట్టి విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే మిగతా పై



చదువులలో మీరే స్వతహాగా కష్టపడి చదువుతారన్నారు, భవిష్యత్తు గూర్చి కూడా మీకు ఆలోచన కలుగుతుందన్నారు. కాబట్టి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు చక్కటి పేరు తీసుకొచ్చినట్లయితే మీరు కూడా భవిష్యత్తులో పై స్థాయి ఉద్యోగాలలో స్థిరపడతారన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థుల్ని విద్యార్థులకు శాలువా వేసి సన్మానించి జ్ఞాపికను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి లో రైతు అవగాహన సదస్సు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**
షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వట్పల్లి ఆర్ఎస్ గార్డెన్ లో రైతులకు అవగాహన సదస్సు శనివారం నాడు నిర్వహించారు. రైతులకు పంట దిగుబడిని అధికంగా వచ్చే మందు వాడకలపై వివిధ సలహాలు ఇచ్చారు. సీ డైనింగ్ సివిడ్ ప్రొడక్ట్ లాంచ్ చేయగా అన్ని రకముల పంటలపై వచ్చు చీడ పిడపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షణ్ముఖ కంపెనీ చైర్మన్ అనాదిగమ శ్రీనివాస్ రావు, మేనేజింగ్ డైరెక్టింగ్ హరీష్ బాబు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాబురావు, బిక్షమయ్య, రోజినల్ మేనేజర్ రాజశేఖర్, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ శశిధర్, అసిస్టెంట్ ఏరియా మేనేజర్లు ఎండీ బదేల్లి, అశోక్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.